ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి

- రామగుండం సీపీ శ్రీనివాస్

మాట్లాడుతున్న సీపీ ఎం శ్రీనివాస్

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 25: ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. శనివారం కమిషనరేట్ కార్యాలయం నుంచి కమిషనరేట్ పరిధి పోలీస్ ఉన్నతాధికారులకు నిర్వహించిన ఆన్‌లైన్ జూమ్‌మీటింగ్‌లో మాట్లాడారు. ప్రాపర్టీ కేసుల్లో పాత నేరస్తుల కదలికలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రత్యేక టీమ్‌లతో నిందితులను పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచి, ప్రతి నేరస్తుడికి శిక్ష పడేలా కేసులను నమోదు చేయాలని సూచించారు. పోక్సో, ఎస్టీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తిచేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు, ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. ఇక్కడ పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు చేతన, భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహాలు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్, ఏవో శ్రీనివాస్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ సతీశ్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాబు, కృష్ణ, శ్రీధర్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, సీసీ హరీశ్, తదితరులు ఉన్నారు.

రామగుండం అభివృద్ధి నా బాధ్యత

కోల్‌సిటీ, జనవరి 25: రామగుండం అభివృద్ధి తన బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే రోజులో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, మున్సిపల్ శాఖలను సమన్వయపరుస్తూ రామగుండంకు పూర్వవైభవం తీసుకువస్తానని తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గోదావరిఖని, జనవరి 25: పట్టణంలోని 30వ డివిజన్‌లో దాదాపు రూ.3కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అదనపు కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ అరుణశ్రీతో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శంకుస్థాపన చేశారు. ఇక్కడ మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, కార్పొరేటర్లు ఉన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 25: గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఇక్కడ శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జాస్తి రవికుమార్, జాతీయ సేవా పథక సమన్వయకర్త డాక్టర్ మనోహర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేశ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రమాకాంత్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ రమేశ్‌రెడ్డి, డాక్టర్ ప్రసాద్, అజయ్‌కుమార్, సావిత్రి, శ్యామ్‌కుమార్, యాదయ్య ఉన్నారు.

ముగిసిన బాలికల సాధికారత వర్క్‌షాప్

జ్యోతినగర్, జనవరి 25: బాలికల సాధికారత కోసం ఎన్టీపీసీ యాజమాన్యం బాలికల సాధికారత వర్క్‌షాప్ పేరిట ఐదురోజుల పాటు నిర్వహించిన స్కిల్డ్ డెవలప్‌మెంట్, ఆర్ట్, క్రాఫ్ట్, రిఫ్రెషర్ కోర్సు, నృత్య తరగతులు శనివారంతో ముగిసింది. అనంతరం టౌన్‌షిప్‌లోని కాకతీయ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ముగింపు వేడుకలకు ఎన్టీపీసీ సీజీఎం చందన్‌కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి ఉపాధ్యక్షురాలు రాఖీ సమంత హాజరై జ్యోతిప్రజ్వలన చేయగా, వేడుకలు ప్రారంభమయ్యాయి. బాలికలు వేదికపై చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. శిక్షణ పొందిన బాలికలకు సీజీఎం సర్టిఫికెట్లు అందజేశారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎంలు, దీప్తి మహిళాసమితి సభ్యులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

VEHICLE FOR SALE

★ Maruthi Ertiga smart Hybrid car ZDI+BS IV 2019-model Vehicle No: TS07GP2242, Contact: INDUSIND Bank. Cell: 8790545692.
NTK-0000

PLOT FOR SALE

★ Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఆపద్ధర్మ కార్పొరేటర్లుగా గుర్తించండి

- కార్పొరేటర్ల మూకుమ్మడి అభిప్రాయం
- సాదాసీదాగా బల్దియా చివరి సభ

మేయర్, పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఇన్‌చార్జి కమిషనర్

కోల్‌సిటీ, జనవరి 25: రేపటి నుంచి పదవీకాలం ముగుస్తున్నందున.. తిరిగి ఎన్నికలు జరిగేంత వరకు ఆపద్ధర్మ కార్పొరేటర్లుగా గుర్తించాలని పలువురు కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. శనివారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆఖరి కౌన్సిల్ సమావేశం మేయర్ బంగి అనిల్‌కుమార్ అధ్యక్షతన సాదాసీదాగా సాగింది. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల), బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ అరుణశ్రీ, సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ ముఖ్య అతిథులు హాజరయ్యారు. బీఆర్ఎస్ 5వ డివిజన్ కార్పొరేటర్ కల్వచర్ల కృష్ణవేణి సభలో ఒక్కసారిగా భావోద్వేగానికి గురై, కన్నీరు పెట్టుకున్నారు. కోఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను మాత్రం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పేరు తలచి.. ఆయనను మరవకూడదని, పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి చేశారని చెప్పారు.

అధికారుల తీరుపై అసహనం

మేయర్ అనిల్‌కుమార్ అధికారుల తీరు పై అసహనం వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం లో ఏడాది కాలంగా పనులన్నీ పెండింగ్‌లో ఉండడానికి అధికారులే కారణమంటూ మండిపడ్డారు. తనతోపాటు కార్పొరేటర్లకు కనీస మర్యాద, గౌరవం ఇవ్వలేదని, వారి దృష్టికి సమస్యలు తీసుకెళ్తే పట్టించుకోలేదని ఆరోపించారు. పెండింగ్ పనులు పూర్తయ్యేలా స్థానిక ఎమ్మె ల్యే చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరిగి ఎన్నికలు జరిగేంత వరకు ఆపద్ధర్మ కార్పొరేటర్లుగా గుర్తించాలని డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు తీర్మానం ప్రవేశపెట్టగా, మిగతా సభ్యులు ఆమోదానికి డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే, ఇన్‌చార్జి కమిషనర్, కార్పొరేటర్లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు.

బతుకునిచ్చిన కేసీఆర్‌ను మర్చిపోను

'ఎడారిగా మారుతున్న తెలంగాణను పచ్చగా మార్చి.. బతుకునిచ్చిన తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను మర్చిపోవద్దు.. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ఏం చేశారన్నది చరిత్ర చెప్పుకొంటది.. ప్రభుత్వాలు మారడం అనివార్యం.. కానీ, తెలంగాణను భారతదేశ చిత్రపటంలో గొప్పగా నిర్మించిన కేసీఆర్, కేటీఆర్‌ను మా త్రం నేనెప్పటికీ మరిచిపోను.. నాకు రాజకీయ జన్మనిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటా..' అంటూ రామగుండం నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను చెప్పుకొచ్చారు. ఈ మేరకు స్థానిక మునిసపల్ కార్యాలయంలో శనివారం జరిగిన 16వ సర్వసభ్య సమావేశంలో ఆమె తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను తలచుకుంటూ గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి వారు చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. సభ సాగుతున్నంత సేపు ఇతర కార్పొరేటర్లు మాత్రం అభివృద్ధి, ఇతర సమస్యలపై చర్చించారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురైన కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను ఒక్కసారిగా సభలో నిలబడి గత పదేళ్లలో రెండుసార్లు బీఆర్ఎస్ హయాంలో రామగుండం కార్పొరేషన్‌లో ఎంతో అభివృద్ధి జరిగిందనీ, తెలంగాణ రాష్ట్రానికి తొలి సీఎంగా కేసీఆర్ చేసిన ప్రగతిని ఎప్పటికీ మరిచిపోవద్దంటూ మాట్లాడడంతో సభలో ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం అలుముకున్నది. ఆమె మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్‌ను ఎవరు మర్చిపోయినా తాను మాత్రం వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని గర్వంగా చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు పురుడు పోసిందే బీఆర్ఎస్ పార్టీ అని, ఆడబిడ్డల పెళ్లిళ్లు కన్నవాళ్లకు భారం కావొద్దని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకవచ్చి సగం భారం దించింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. తను రెండుసార్లు కో ఆప్షన్‌గా ఉన్నాని, తన చేతుల మీదుగా ఎంతోమంది ఆడపిల్లలకు షాదీ ముబారక్ చెక్కులను అందించినప్పుడు ఎంతో గర్వపడ్డానన్నారు.

- కౌన్సిల్ సమావేశంలో కో ఆప్షన్ తస్నీం భాను

ఆర్మీ ప్రవేశ శిక్షణకు ఆహ్వానం

పెద్దపల్లి, జనవరి 25: ఆర్మీ ప్రవేశ పరీక్షల శిక్షణ కోసం ఫిబ్రవరి 10 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరిలో వెలువడే ఆర్మీ నోటిఫికేషన్‌ను పురస్కరించుకుని స్థానిక యువతకు ఉచిత వసతితో కూడిన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఈ నెల 26నుంచి ఫిబ్రవరి 10వరకు స్వీకరించనున్నట్లు చెప్పారు. వివరాల కోసం నంబర్లలో (8309435264, 83330 44460 9573688952) సంప్రదించాలన్నారు.

మైనార్టీ 'గురుకులం'లో ..

మంథని, జనవరి 25: మంథని మున్సిపల్ పరిధిలోని కూచీరాజ్‌పల్లిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ బీ శ్యామల శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 5వ తరగతిలో 40 స్వీట్లతో పాటు 6వ తరగతిలో పరిమితి సంఖ్యలో బ్యాక్‌లాగ్ మైనార్టీ కేటగిరి సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాల కోసం సెల్ నంబర్ (7995 057944)లో సంప్రదించాలన్నారు.

నాణ్యమైన విద్యనందిస్తున్నాం

ధర్మారం, జనవరి 25: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని డీఈవో మాధవి పేర్కొన్నారు. శనివారం రచ్చపల్లి పాఠశాలలో జరిగిన పేరెంట్స్, టీచర్ మీటింగ్‌కు ఆమె హాజరయ్యారు. మీటింగ్ కు వచ్చిన తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు పంపిణీ చేశారు. ఇక్కడ హెచ్ఎం వంశీమోహనాచార్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

పెద్దపల్లి: మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

నిజాయితీగా పని చేస్తేనే గుర్తింపు

పెద్దపల్లి, జనవరి25: ప్రజాప్రతినిధులు నీతి, నిజాయితీ, నిబంధతతో పని చేసినప్పుడే ప్రజల నుంచి గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. పెదపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అధ్యక్షతన పాలక వర్గానికి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని శనివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మున్సిపల్‌చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సుభ్యులకు జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, అకౌంటెంట్ నాగవేణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సుల్తానాబాద్, జనవరి 25: సుల్తానాబాద్ మున్సిపల్ పాలకవర్గ వీడ్కోలు సమావేశం చైర్మన్ గాజుల లక్ష్మీరాజమల్లు అధ్యక్షతన కార్యాలయంలో నిర్వహించగా, ఎమ్మెల్యే విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చైర్‌పర్సన్ లక్ష్మీరాజమల్లు, వైస్‌చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, కౌన్సిలర్లను మున్సిపల్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ అలీమొద్దీన్, కౌన్సిలర్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు సాయిరి మహేందర్, కందుకూరి ప్రకాశ్‌రావు, ముస్త్యాల రవీందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం ప్రారంభం

ఓదెల, జనవరి 25: కొలనూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కరీంనగర్ ప్రతిమ దవాఖానలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ ఈర్ల స్వరూప, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి

రామగిరి జనవరి 26: కల్వచర్లలో శతాధిక వృద్ధుడు యనమనగాండ్ల రాములు (106) శనివారం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణరెడ్డి పరామర్శించి రూ.2వేలు అందించారు. మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, బూస బాపన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఖనిలో అవగాహన ర్యాలీ

గోదావరిఖని, జనవరి 25: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలో టాటా ఏఐసీ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. అడ్డగుంటపల్లి ఆర్యవైశ్య భవనంలో ఆపోప అధ్యక్షుడు కొమురవెల్లి సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేణుశెట్టి నటరాజశేఖర్ జెండా ఊపి ప్రారంభించగా, కళ్యానగర్ మీదుగా ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఇక్కడ రామగుండం క్లబ్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్ రావు, ఐఎంవో రామగుండం అధ్యక్షుడు డాక్టర్ క్యాస శ్రీనివాస్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్, లైన్స్‌క్లబ్ కోలేటి శ్రీనివాస్, లింగమూర్తి, బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, చంద్రశేఖర్, ఆదర్శకుమార్, వర్మ ఉన్నారు.

కాంగ్రెస్‌లో కోల్డ్‌వార్

- కమాన్‌పూర్‌లో ముదురుతున్న అంతర్గత విబేధాలు

కమాన్‌పూర్, జనవరి 25: మండల కాంగ్రెస్ పార్టీలో కోల్డ్‌వార్ కొనసాగుతున్నది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజం పడిన ఈ వర్గపోరు ఇంకా నడుస్తున్నది. ఆ పార్టీ పెద్దల పట్టింపులేని ధోరణితో రోజురోజుకూ వర్గపోరు కాస్త నాయకుల మధ్య ఆధిపత్య పోరుగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సొంత నియోజకవర్గమైన మంథనిలోని కమాన్‌పూర్ మండలంలో పార్లమెంట్ ఎన్నికల సమయంలో పార్టీలో రెండు వర్గాలుగా గ్రూపులు ఏర్పాటయ్యాయి. పలుమార్లు పార్టీలో నెలకొన్న విభేదాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదు. ఆ తదుపరి కూడా ఇరు వర్గాలు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇది ఇలా ఉండగా తాజాగా మండల పార్టీలో ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన ఇద్దరి నాయకుల మధ్య కొత్త తరహా పంచాయతీ నెలకొన్నది. అది కాస్త సోషల్ మీడియా వేదికగా రచ్చరచ్చ అవుతున్నది. ఈ ఇద్దరు నాయకుల్లో ఒక్కరూ మాజీ ప్రజాప్రతినిధి కాగా, మరొకర సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం చేసుకుంటున్నట్లు సమాచారం. అలాగే పార్టీలో విబేధాల కారణంగానే వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంతోపాటు ఆదివరహస్వామి ఆలయ పాలకవర్గ కమిటీలను నియమించడంలో జాప్యం చోటుచేసుకుంటుందనే ప్రచారం లేకపోలేదు. నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టుల భర్తీలో జాప్యానికి ప్రధానంగా కమాన్‌పూర్‌లో నేతల మధ్య వర్గపోరే ప్రధాన కారణమని ప్రచారం జరుగుతున్నది. రాబోయే రోజుల్లో మండల కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు మరిన్ని ముదిరి పాకానపడుతాయా.. లేదా అన్నది వేచి చూడాల్సిందే.

మౌలిక వసతులు కల్పించాలి: కలెక్టర్

పెద్దపల్లి టౌన్, జనవరి 25: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లల్లో మౌలిక వసతులు కల్పించి, మార్చి మొదటి వారంలోగా పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం పట్టణంలోని కునారం రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పెండింగ్ పనులను ఆయన పరిశీలించి, మాట్లాడారు. మార్చి మొదటి వారంలోగా పనులు పూర్తి చేయాలన్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్ సరఫరా, సెప్టిక్ ట్యాంక్, డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పెండింగ్ పనుల పురోగతిపై జాప్యం చేయవద్దని, ఇప్పటికే అనుకున్న సమయం దాటిందని సూచించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, ఏఈ సతీశ్‌కుమార్, ఇంజినీరింగ్ ఏఈ సతీశ్, తదితరులు ఉన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 25: సింగరేణి ఆర్జీ-2 ఏరియా వకీల్‌పల్లి గని కార్మికులకు సంపూర్ణ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సింగరేణి హెల్త్ ఆఫీసర్ పద్మ అవగాహన కల్పించారు. శనివారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరై, మధుమేహం, బీపీ ప్రబలకుండా జాగ్రత్తలను వివరించారు. యోగా దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఇక్కడ గని మేనేజర్ రవికిరణ్, రక్షణ అధికారి రాంకుమార్, డీవైపీఎం శ్యామ్‌ప్రసాద్, ఫిట్ సెక్రటరీ రాజు ఉన్నారు.

మంథనిలో దుద్దిళ్ల రాజ్యాంగం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు రవీందర్

రామగిరి జనవరి 25: రాజ్యాంగాన్ని పరిరక్షించాలని రాహుల్ గాంధీ దేశమంటా తిరుగుతుంటే.. మంథనిలో మాత్రం దుద్దిళ్ల రాజ్యాంగం అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆరోపించారు. శనివారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాము సభలకు అనుమతి కోరితే.. స్థానిక ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పోలీసులను అడ్డంపెట్టుకుని ఆనుమతి నిరాకరిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నాడని విమర్శించారు. ప్రతిపక్షాలు ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేస్తే ఎక్కడ తమ పదవులు ఊడుతాయోనని నియంత పాలనను సాగిస్తున్నారని దుయ్యబట్టారు. 2014లో చీకటి పాలనకు ప్రజలు చరమగీతం పాడినట్లే.. మళ్లీ 2028లో పునరావృతం అవుతుందని హెచ్చరించారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, ఆర్బీఎస్ మాజీ అధ్యక్షుడు మేదరవేన కుమార్‌యాదవ్, నాయకులు కాపురవేన భాస్కర్, రొడ్డ శ్రీనివాస్, వేగోలపు మల్లయ్య, దామెర శ్రీనివాస్, మల్లేశ్, శ్రీనివాస్, సాకేత్, మాక్బెల్ పాల్గొన్నారు.

THE KARIMNAGAR DIST.CO-OP.CENTRAL BANK LTD,KARIMNAGAR
ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ కరీంనగర్
RBI LICENCE NO: RPCD(H) Coop/6/05.08.03/2011-12, Dt: 28-11-2011 (ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)
email:kardccb@gmail.com, Our Website:www.karimnagardccb.org, Fax 0878-2262192

సర్వసభ్య సమావేశము నోటీసు

ది.కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥, కరీంనగర్ యొక్క సర్వసభ్య సమావేశము తేది: 27-01-2025, సోమవారము రోజున ఉ॥ 11.30 గం॥లకు "కేంద్ర కార్యాలయము, కరీంనగర్" నందు శ్రీయుత గౌ॥ శ్రీ కొండూరు రవీందర్ రావు, బ్యాంకు అధ్యక్షుల గారి అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. కావున కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు యొక్క గౌరవ సభ్యులందరు సదరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరనైనది.

కరీంనగర్.
25-01-2024
సం/- యన్. సత్యనారాయణ రావు
ముఖ్యకార్యనిర్వహణధికారి

ఓటు ప్రాధాన్యతపై ర్యాలీలు

ఓదెల/కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి/అంతర్గాం/కమాన్‌పూర్/ధర్మారం/ఎలిగేడు, జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాలోని పలు గ్రామాల్లో ఓటు ప్రాధాన్యతపై శనివారం అవగాహన కల్పించి.. ర్యాలీలు తీశారు.. పలుచోట్ల వృద్ధ ఓటర్లను శాలువాలతో సన్మానించారు.

ఓటు బలమైన ఆయుధం: అదనపు కలెక్టర్

పెద్దపల్లి/సుల్తానాబాద్, జనవరి25: ప్రజాస్వామ్య దేశంలో ఓటు బలమైన ఆయుధమని అదనపు కలెక్టర్ దాసరి వేణు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. భారత ఎన్నికల కమిషన్ సీఈవో అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. అనంతరం నూతనంగా ఓటు హక్కు పొందిన యువతను అభినందించి ఓటర్‌కార్డులు అందజేశారు. అలాగే సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవానికి అదనపు కలెక్టర్ వేణు హాజరై, మాట్లాడారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు ఉన్నారు.

ఉత్తమ ఉద్యోగులు వీరే

రామగిరి జనవరి 25: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేశామని జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామగుండం-3 ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా టీ నాగేశ్వరరావు (ఓసీపీ-2లో సూపరింటెండెంట్ ఇంజినీర్), ఉత్తమ సింగరేణియన్‌గా డీ తిరుపతిరావు (ఓసీపీ-1 లో హెడ్ ఓవర్‌మెన్), అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా కే శ్రీకాంత్ (డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్), ఉత్తమ సింగరేణియన్‌గా మేకల రమేశ్ (ఎస్‌డీఎల్ ఆపరేటర్) ఎంపికయ్యారని తెలిపారు. వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరిగే వేడుకల్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానిస్తారని తెలిపారు. అదేవిధంగా రామగుండం-3 నుంచి ఉత్తమ ఉద్యోగులుగా పీ రాజిరెడ్డి (ఓసీపీ -1లో ఈపీ ఆపరేటర్), బుర్ర రాజు (ఫోర్‌మెన్, మెకానికల్), కే కి